بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ      نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ      وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

## Summary of Friday Sermon Huzur-e-Anwar 08.01.2016 (Telugu)

**మీ సేవల అవసరము, మీ సహాయముల అవసరము, మీ త్యాగముల అవసరము దేవునికి లేదని జమాఅత్‌లోని ప్రతి వ్యక్తి గుర్తుంచుకోవలెను. అతడు ఈ సంస్థను ఏర్పాటు చేసినందున దీని పనులను కూడ అతడే చక్కదిద్దును. సేవ చేయు అవకాశము మీకు లభించినచో మీరు దైవానుగ్రహముగా భావించి చేయుము.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 08.01.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు لا الٰہ الا انا فاتخذنی وکیلا అనగా నేను తప్ప మరో ఆరాధ్య దైవము లేదు. కనుక నీవు నన్నే నీ కార్యసిద్ధిగా చేసుకొనుము. అను దైవవాణి అందినది.

నీవు మరో వైపు చూడవలసిన అవసరం లేదు, నీ పనులన్నిటిని చక్కదిద్దుటకు నేనున్నానని ఈ దైవవాణిలో అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు తృప్తినిచ్చెను. నీ పనులన్నిటిని నడిపేవాడిని నేను, నేను ఈ పనులన్నిటిని పర్యవేక్షింతును. నేను ఈ పనులకు వనరులను అందించేవాడను. నీవు నన్ను ఆరాధకుడిగా చేసుకున్నందున నేను నిన్ను ధర్మ ప్రచారము కొరకు నలిపినందున మరో ఇబ్బందికి గురి కావలసిన అవసరం లేదు. నీ పనులన్నిటిని చక్కదిద్దే స్థోమతి నాకు గలదు, నేను చక్కదిద్దుతాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా కూడ దీని వివరణ కొంచెం ఇట్లు తెలిపినారు. ప్రతి పనిలో కార్యసిద్ధిని నేనే. అల్లాహ్ తఆలా ఇట్లనెను. నీవు నన్నే ప్రతి పనిలో కార్యసిద్ధిగా భావించుము. తన కార్యములలో ఇతరుల జోక్యమును ఊహించకుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా దృష్టిలో నా జమాఅత్ పేరును పలకరించు అర్హత కూడ లేనిదని ఈ దైవవాణిపై నాకు చాలా భయము కలిగినది. మీ సేవల అవసరము దేవునికి లేదని, మీ సహాయముల అవసరము దేవునికి లేదని, మీ త్యాగముల అవసరము దేవునికి లేదని ఈ దైవవాణి సూచించుచున్నదని జమాఅత్‌లోని ప్రతి వ్యక్తి గుర్తుంచుకోవలెనని వారు జమాఅత్‌నకు సూచించిరి. అతడు ఈ సంస్థను ఏర్పాటు చేసినందున దీని పనులను కూడ అతడు చక్కదిద్దును. సేవ చేయు అవకాశము మీకు లభించినచో దానిని మీరు దైవానుగ్రహముగా భావించవలెనని వారు జమాఅత్ సభ్యులకు సూచించిరి. వారీ మాటను జమాఅత్ వ్యక్తులు అర్థము చేసుకన్నారు. అల్లాహ్ తఆలా అనుగ్రహములను ఆకర్షించుటకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యమును నెరవేర్చుటకు ప్రతి రకమైన త్యాగమునకు సిద్ధమైరి.

అల్లాహ్ తఆలా సహాయముల దృశ్యములను నేడు కూడ మనము చూచుచున్నాము. అల్లాహ్ తఆలా అహ్మదీయుల హృదయములలో త్యాగ ప్రాముఖ్యతను వేయును. వారు ఆసాధారణ ఉదాహరణలను కూడ చూపుదురు. జమాఅత్‌లో వసియ్యత్ వ్యవస్థ యున్నది. చందా ఆమ్ వ్యవస్థ యున్నది. వీటితో పాటు వివిధ ఉద్యమములు జారీ చేయబడును. సభ్యులు ఇందులో కూడ త్యాగ అసాధారణ సామెతలను చూపును. రెండు శాశ్వత ఉద్యమములు అనగా తహ్‌రీకె జదీద్, వఖ్ఫె జదీద్ గలవు. పాకిస్తాన్‌లో ఉద్యమము మొదలైనప్పుడు గ్రామము, దూర ప్రాంతములలో శిక్షణ, ప్రచార కార్యములలో వేగమును పెంచుటకు వఖ్ఫె జదీద్ జారీ చేయబడెను. దీనిని మొత్తం ప్రపంచము కొరకు విస్తరించబడినప్పుడు కూడ దీని కొన్ని ముఖ్య ఉద్దేశములు గలవు. ఇన్ని ఉద్యమములు ఎందుకు, వీటి ఉద్దేశమేమిటని ఒకరి మనసులో ఆలోచన కలుగవచ్చును. కనుక నేను దీనిని కాస్త వివరింతును. వఖ్ఫె జదీద్ ప్రత్యేక దేశముల, ప్రత్యేక ప్రాంతముల కొరకు గలదు. అనగా దీని ఖర్చులు. పశ్చిమ, ధనిక దేశముల నుండి వఖ్ఫె జదీద్ శాఖలో వచ్చే చందా సాధారణముగా భారత్, ఆఫ్రీకా గ్రామీణ ప్రాంతములలో ఖర్చు చేయబడును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె ఇతర ప్రపంచము కొరకు కూడ ఈ ఉద్యమమును విస్తరించినప్పుడు భారత దేశము, ఖాదియాన్ ఖర్చులను వఖ్ఫె జదీద్ నుండి పూర్తి చేయు ఉద్దేశముతోనే విస్తరించిరి. తహ్‌రీకె జదీద్ నగదులు కేంద్రములో వచ్చుచున్నందున ప్రపంచములోని ప్రతి దేశములో కేంద్ర సహాయము అవసరమున్నప్పుడు ఖర్చులు

పూర్తి చేయబడును.

వక్ఫె జదీద్ ద్వారా అనేక ప్రణాళికలు పేద, వెనుకబడిన దేశములలో జరుగుచున్నవి. జనవరి మొదటి లేదా రెండవ జుమాలో వక్ఫె జదీద్ ప్రకటన కూడ జరుగును. కనుక నేను వక్ఫె జదీద్ గురించి మాట్లాడెదను. సాంప్రదాయము ప్రకారము క్రొత్త సం॥, గత సం॥ నివేదిక కూడ ప్రవేశపెట్టెదను.

అల్లాహ్ తఆలా కృపానుసారము వక్ఫె జదీద్ 58వ సం॥ 31 డిసెంబర్ 2015 తేదీన ముగిసినది. ఈ సం॥లో అల్లాహ్ తఆలా కృపానుసారము వక్ఫె జదీద్‌లో జమాఅత్ సభ్యులు 68 లక్షల 91 పౌండ్ల త్యాగము సమర్పించు అనుగ్రహము పొందిరి. ఈ వసూలు గత సం॥ కంటే 6 లక్షల 82 వేల 155 పౌండ్లు అధికం. దీనిలో అనగా పూర్తి వసూలులోని 3వ భాగం ఆయా దేశములలోనే అనగా వెనుకబడిన లేదా ప్రగతి చెందుచున్న లేదా పేద దేశములలో వినియోగించబడును. మిగతా రెండు భాగములు లేదా అర్థ భాగము ఖాదియాన్, భారత జమాఅత్‌లలో ఖర్చు చేయబడును. మిగతా మూడవ భాగము కూడ మరల ఆఫ్రీకా లేదా ఇతర దేశములలో వినియోగించబడును. భారత దేశములో ఈ సం॥ ఇప్పటి వరకు 19 మస్జిదులు నిర్మించబడినవి. రెండు మస్జిదులు నిర్మాణములో యున్నవి. ఈ సం॥ 23 మిషన్ హౌజ్‌లు నిర్మించబడినవి. 4 మిషన్ హౌజ్‌లు నిర్మాణములో యున్నవి. ఇంకా ఖాదియాన్‌లో కూడ సభా ప్రాంగణము, ఇతర ప్రాజెక్టులు నిర్మించబడినవి. వీటిపై ఖర్చు చేయబడెను. నేపాల్‌లో కూడ. (జమాఅత్ పరంగా) నేపాల్ కూడ భారత వ్యవస్థ క్రిందనే యున్నది. ఇక్కడి నుండి వకాలత్ తామీల్ వ తన్ఫీజ్ పర్యవేక్షించును. భూటాన్‌లో కూడ ఇక్కడి నుండే పర్యవేక్షణ జరుగును. నేపాల్‌లో 2 పక్కా మస్జిదులు 2 తాత్కాలిక షెడ్లు నిర్మించబడినవి.

ప్రతి చోట మస్జిదులు, మిషన్ హౌజ్‌లపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించబడుచున్నది. ఇవే కాక జరుగుచున్న మిగతా పనులలో కూడ ఖర్చులగును. భారత దేశములో ఈ సం॥ శిక్షణ తరగతులు, రిఫ్రెషర్ కోర్సులు నిర్వహించబడినవి. భారత దేశములో పని చేయుచున్న ముఅల్లిమీన్ల సంఖ్య 1127. వారి అలవెన్సులు, వారి నివాసములున్నవి. వారి ప్రయాణ ఖర్చులున్నవి. ఇటువంటి పెద్ద పెద్ద ఖర్చులగును. మరల ఆఫ్రీకా గలదు. ఆఫ్రీకాలోని 26 దేశములలో ఇప్పుడు 1287 లోకల్ ముఅల్లిమీన్లు యున్నారు. గ్రామాలలో మస్జిదుల నిర్మాణముతో పాటు కొన్ని చోట్ల ముఅల్లిమీన్ల నివాస గదులు లేదా గృహములు నిర్మించబడుచున్నవి. నిర్మించబడని చోట ముఅల్లిమీన్లను వుంచుటకు నేను చెప్పినట్లు జమాఅత్‌లను స్థాపించుటకు ముఅల్లిమీన్లను పంపవలసియుండును. వీరి సంఖ్య తక్కువే. మనకు చాలా అవసరమున్నది. కాని సాధ్యమైనంత వరకు, ప్రయత్నము చేయబడినంత వరకు చేయబడుచున్నది. వెంటనే గృహములు నిర్మించబడలేని చోట అద్దెకు గృహములు తీసుకోబడును. ఇప్పుడు కూడ ఆఫ్రీకాలో ఉదా॥ 372 జమాఅత్‌లలో అద్దె గృహములలో ముఅల్లిమీన్లు నివాసముంటున్నారు. ఈ సం॥ ఆఫ్రీకాలో 130 మస్జిదులు పూర్తి అయినవి. 47 మస్జిదులు నిర్మాణములో యున్నవి. ఇంకా 95 మస్జిదులు నిర్మించే ప్రణాళిక యున్నది. ఆఫ్రీకాలోని 18 దేశములలో 82 మిషన్ హౌజ్‌లు పూర్తి అయినవి. 13 దేశములలో 21 మిషన్ హౌజ్‌లు నిర్మాణములో యున్నవి. ఇవే కాక ఇంకా ఇతర నిర్మాణ ప్రణాళికలున్నవి. ఆఫ్రీకాలో శిక్షణ కొరకు, క్రొత్త అహ్మదీయుల శిక్షణ కొరకు శిక్షణ తరగతులు, రిఫ్రెషర్ కోర్సులు కూడ నిర్వహించబడును. సుమారు 2156 ప్రదేశములలో 37 వేల శిక్షణ తరగతులు, రిఫ్రెషర్ కోర్సులు పూర్తి అయినవి. వీటిలో దాదాపు ఒక లక్ష క్రొత్త అహ్మదీయులు పాల్గొన్నారు. 1132 మంది ఇమామ్‌లు శిక్షణ తీసుకున్నారు. నేను చెప్పినట్లు క్రొత్త అహ్మదీయుల శిక్షణ, విద్యా, వారిని జమాఅత్ వ్యవస్థలో క్రియాశీల భాగముగా చేయుటకు వివిధ దేశములలో వీరికి విద్యా, శిక్షణ తరగతులు, రిఫ్రెషర్ కోర్సులు నిర్వహించబడినవి. అనేక సత్యస్వభావములు గల ఇమామ్‌లు కూడ బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరుదురు. వారిని కూడ క్రొత్తగా బోధించవలసి యుండును. నిజమైన ఇస్లాం గురించి శిక్షణ ఇవ్వవలసి యుండును. సమస్యలు నేర్పించవలసి యుండును. వారికి తరగతులు నిర్వహించబడును. 2010 సం॥లో వక్ఫె జదీద్‌లో చేరిన విధేయుల సంఖ్య 6 లక్షలుండెను. ఇప్పుడు అల్లాహ్ తఆలా కృపానుసారము పాల్గొనువారి సంఖ్య 12 లక్షలు దాటిరి. కాని ఇప్పటికి చాలా అవకాశమున్నది. కొన్ని సంఘటనలు కూడ మీ ముందు ప్రవేశపెట్టెదను.

తన్జానియా నుండి మన ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఒక గ్రామములో నివాసముండే ఒక క్రొత్త అహ్మదీ స్త్రీ ఒక నెల క్రితం బైఅత్ చేసిరి. వారికి వక్ఫె జదీద్ శుభముల గురించి చెప్పబడినప్పుడు ఇట్లనిరి. ప్రస్తుతము నా వద్ద నగదు లేదు. కాని చందా చెల్లించు సం॥ ముగుస్తున్నందున నేను చందా శుభమును పోగొట్టుకోదలచలేదు. కాస్త నిరీక్షించండి. వారు తమ గృహానికి వెళ్లి గుడ్లు తీసుకొని మార్కెట్‌లో విక్రయించి, వాటి విలువ రెండు వేలు షిలింగ్ చెల్లించిరి. ఒక నెల క్రితం మాత్రమే వీరు అహ్మదీ అయిరి. చందా తప్పక ఇవ్వవలెనని ఆ స్త్రీకి ఆలోచన కలిగెను.

గేంబియా నుండి అమీర్ గారిట్లు వ్రాసిరి. ఒక గ్రామ నివాసి అయిన ఒక మిత్రులు ఒక సం॥ నుండి అనారోగ్యముతో యుండిరి. నడవలేని, ఎటూ వెళ్లలేని, ఏ పని చేయలైని స్థితిలో యుండిరి. ఈ కారణముచే ఆర్థిక స్థితి కూడ అస్తవ్యవస్థమయ్యెను. గత సం॥ వఖ్ఫె జదీద్ గురించి చెప్పబడినప్పుడు వారి వద్ద 5 డలాసి రూ॥ యుండెను. అవి కూడ వారికి ఎవరో దానమిచ్చిరి. ఆ 5 డలాసీలను వారు వఖ్ఫె జదీద్‌లో చెల్లించిరి. అల్లాహ్ తఆలా వారినెలా కరునించెననగా నడవలేని స్థితిలో యున్న వ్యక్తి కార్యములో ఎంత శుభము కలిగెననగా వారి వద్ద పశువుల మంద చేరినది. వ్యవసాయము కూడ చేయుచున్నారు. నా పంట ఫలవంతమగుచున్నది, పశువుల మంద నా వద్ద చేరినది. ఇదంతా చందా శుభమే.

ఫిన్‌ల్యాండ్ నుండి ఒక మిత్రులు ఇట్లు వ్రాసిరి. గత సం॥ 510 రూ॥ యూరో నా వాగ్దానముండెను. పరిస్థితులు మెరుగ్గా లేనందున ఎక్కువ చెల్లించలేనని నేను 100 యూరో రూ॥ వాగ్దానము వ్రాయించితిని. అల్లాహ్ తఆలా నన్ను ఎలా పట్టుకొననగా ఒక రోజు అకస్మాత్తుగా రహదారిపై నా వాహనము చెడిపోయెను. దానిని మరమ్మతు చేయించుటకు వర్క్ షాప్ పోవలసి వచ్చెను. వచ్చిన బిల్లు వారు గతములో చేసిన వాగ్దానమునకు సరిగ్గా అనగా 510 రూ॥ యూరో యుండెను. ఇంటికి చేరుకున్న తరువాత అల్లాహ్ తఆలా నాకు గుణపాఠము నేర్పించెనని భావించి వెంటనే తమ వఖ్ఫె జదీద్ వాగ్దానమును పూర్తి చేసి చెల్లించెను.

సీరాలియోన్‌లో ఒక అహ్మదీ స్త్రీ ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలుగా యున్నారు. మిష్నరీ గారు చందా గురించి తెలిపిరి. ఇంతకు ముందే నేనిచ్చినందుకు నా వద్ద నగదు లేకుండెను. వారిట్లనిరి. చాలా కాలము క్రితము ఒక నా సోదరుడు క్రైస్తవ మతంలో చేరియుండెను. నీవు కూడ క్రైస్తవ మతంలో చేరాలని నాపై కోపముగా యుండెను. కనుక వదిలి అమెరికా వెళ్లిపోయెను. పరిస్థితులు సానుకూలంగా లేకున్నా ఇబ్బంది పడి చందా మాత్రం చెల్లించితిని. ఒక రోజు అతని ఫోన్ వచ్చెను. సరే మీరు ముస్లిములుగా, అహ్మదీయులుగా యుండగలరు. నాకెలాంటి అభ్యంతరము లేదు. నాకు తోచినందున నీకు సహాయపడుటకు ఒక భారీ నగదు నేను పంపుచున్నాను. ఇలా అతను నగదు పంపెను. సోదరునితో సంప్రదింపులు ఏర్పడెను, ఆర్థిక ఇబ్బంది కూడ దూరమయ్యెను.

భారత దేశములోని కోయంబత్తూరు నుండి ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఒక మిత్రులు తమ కుమార్తె కొరకు ఆభరణము కొనుగోలు చేయుటకు మార్కెట్ వెళ్లిరి. ఆభరణమును చూచుచుండగా జుమా సమయమయ్యెను. మేము నమాజ్ చేసి వచ్చి ఆభరణము కొంటామని వారు దుకాణాదారునితో అనిరి. ఖుత్బా జుమాలో వారికి నా ఖుత్బా సారాంశము వినిపించిరి. అందులో తహ్రీకె జదీద్ క్రొత్త సం॥ ప్రకటన యుండెను. చందా గురించి చెప్పబడెను. ఒక అంధురాలి ధన త్యాగము గురించి కూడ ఒక సంఘటన వినిపించబడెను. ఇది ఆ మిత్రున్ని ఎలా ప్రభావితము చేసినదనగా చందా వఖ్ఫె జదీద్ బకాయా బదులు ఆభరణము కొనుగోలు చేసే బదులు వఖ్ఫె జదీద్ చందా చెల్లించిరి. మస్జిద్ నుండి బయటికి వచ్చిన తరువాత ఈ విషయమును తన భార్యతో ప్రస్తావించగా వారు కూడ చాలా ఆనందము వ్యక్తపరచి, ఇట్లనిరి. ఖుత్బా మధ్యలో నేను కూడ దీనిని చందాలో చెల్లించాలని భావించితిని. అల్లాహ్ తఆలా మన కూతురికి ఆభరణము మరో రకంగా ఏర్పాటు చేయును.

భారత దేశములోని సహారన్‌పూర్ నుండి ఇన్స్‌పెక్టర్ వఖ్ఫె జదీద్ ఇట్లు వ్రాసిరి. వఖ్ఫె జదీద్ చందా వసూలు చేయుటకు ఒక గ్రామములో ఒక అహ్మదీయుని ఇంటికి వెళ్లగా వారు తమ భార్యతో ఇట్లనిరి. పండుగ వచ్చుచున్నది. నా దగ్గర 2 వందల రూ॥ మాత్రమే యున్నవి. నీవు కోరినచో దుస్తులు కొనుగోలు చేసుకో లేదా చందా చెల్లించుము. మొదట చందా చెల్లించుము, దుస్తులు తరువాత కూడ తీసుకోవచ్చునని భార్య అనెను. కొన్ని నెలలు గడిచిన తరువాత మరల చందా కొరకు వారింటికి వెళ్లినాము. వారి గృహాన్ని చూసి చాలా ఆనందము కలిగినది. వారిట్లు తెలిపిరి. మేము చందా చెల్లించినప్పటి నుండి మాకు చాలా పని దొరికినది. గతములో నేను పొలాలలో ఇతరుల ట్రాక్టరు నడిపేవాడిని. ఇప్పుడు అల్లాహ్ తఆలా ఎంతగా కరుణించెననగా నేను స్వంత ట్రాక్టరు కొన్నాను. పనిలో అనంత శుభము కలిగినది.

భారత దేశములోనే తెలంగాణ (ఒడిశా) లోని ఒక వ్యక్తి చాలా అప్పుల పాలయ్యిరి. అందు వలన ప్రజల నుండి తప్పించుకు తిరిగేవారు. దీని వలన రహస్యముగా తమ స్వస్థలమును వీడి హైద్రాబాద్ వచ్చిరి. వారి గురించి తెలిసినప్పుడు మురబ్బి గారు లేదా ఇన్స్‌పెక్టర్ గారు వారికి చందా ప్రాముఖ్యతను తెలిపిరి. వారు ఏదో ఒక విధముగా తమ చందా చెల్లించిరి. ఆ తరువాత అల్లాహ్ తఆలా అనుగ్రహించెను. ఆదాయము పెరగడం మొదలైనది. అల్లాహ్ తఆలా అప్పులను మొత్తం చెల్లించే అనుగ్రహము కలిగించెను. తప్పించుకు తిరిగేందుకు కారణమైన వ్యక్తి అప్పులు తీరడమే కాక ఇప్పుడు నేను నా గృహము కూడ కొన్నానని అనిరి. ఇప్పుడు వారు తమ వాగ్దానము అనేక రెట్లు పెంచి వ్రాయించినారు. బెంగాల్, సిక్కిమ్ ఇన్స్‌పెక్టర్ ఇట్లు వ్రాసిరి. దార్జిలింగ్ లోని ఒక మిత్రులు పది సం॥ల

క్రితం జమాఅత్‌లో చేరిరి. ధన త్యాగములో ఎల్లప్పుడు ముందుండేవారు. ఈ సం॥ వఖ్ఫె జదీద్ బడ్జెట్ కొరకు వారి వద్దకు పోయినప్పుడు తండ్రి శస్త్ర చికిత్స అయిన కారణమున చాలా ఖర్చు అనగా సుమారు లక్ష రూ॥ ఖర్చు అయినది. కనుక ఎంతో ఇబ్బంది గలదని అనిరి. వారి వఖ్ఫె జదీద్ వాగ్దానము చాలా ఎక్కువ అనగా 22 వేలుండెను. కనుక వారు తగ్గించి 17 వేలు వ్రాయించిరి. కాని వసూలు కొరకు పోయినప్పుడు 22 వేలు చెల్లించి ఇట్లనిరి. నేనొకసారి ఒక పుణ్యమును మొదలు పెట్టిన తరువాత ఎందుకు దానిని తగ్గించాలని భావించితిని. ఈ విధముగా అల్లాహ్ తఆలా విశ్వాసములను పెంచును. అల్లాహ్ తఆలా అనుగ్రహములకు మరింత వారసులగుటకు మీరు త్యాగములు చేయాలని అతడు స్వయముగా ప్రేరేపించును.

అనంతరం హుజూరె అన్వర్ ఆఫ్రికన్ దేశము బెనిన్, నార్వే, కోంగో, జర్మనీ, కెనడా తన్జానియాలోని విశ్వసనీయులైన పలువురి విశ్వాసభరిత సంఘటనలను, వఖ్ఫె జదీద్ చందా ఫలితముగా కలిగిన శుభములను ప్రస్తావించిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. తన పవిత్ర ఆదాయము నుండి ఖర్జూర బీజమును కూడ అల్లాహ్ తఆలా పర్వతముగా మార్చును. ఇంకను ఇట్లనిరి. ఒక చిన్న దూడ యుండును కాని అది పెద్ద పశువుగా మారును. ఇదే విధముగా పవిత్ర ఆదాయము నుండి చేసిన త్యాగమును అల్లాహ్ తఆలా పెంచి వేయును. ఈ దృశ్యములను అల్లాహ్ తఆలా ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ సభ్యులకు చూపించుచున్నాడు.

ఇప్పుడు నేను గత సం॥ నివేదికను ప్రవేశపెట్టెదను. పాకిస్తాన్ తరువాత గల దేశములలో ఈ సం॥ ఇంగ్లాండ్ మొదటి స్థానంలో యుండగా అమెరికా ద్వితీయ స్థానంలో జర్మనీ తృతీయ స్థానంలో కెనడా చతుర్థ స్థానములో భారత్ ఐదవ స్థానంలో ఆస్ట్రేలియా ఆరవ స్థానంలో, ఇండోనేషియా ఎనిమిదవ స్థానంలో, ఆ తరువాత మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్, బెల్జియం తొమ్మిదవ స్థానంలో, ఘానా పదవ స్థానంలో నిలిచెను.

అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ సం॥ వఖ్ఫె జదీద్‌లో క్రొత్త వారిని చేర్చుటలో ఆఫ్రికాను విడిచి భారత్ మొదటి స్థానములో యున్నది. ఆ తరువాత కెనడా, ఇంగ్లాండ్, అమెరికా చెప్పుకోదగ్గవి. కాని అందరి కంటే ఎక్కువ పెరుగుదల ఆఫ్రికాలో సంభవించినది.

నేను గతములో కూడ అనేక సార్లు సూచించినాను. బాలల విభాగములో సంఘటిత రూపంలో కెనడాలో ఎలా పని జరుగుచున్నదో అలా ప్రపంచములోని మిగతా పెద్ద దేశములలో అక్కడి వారు దృష్టి సారించవలెను. పని చేయవలెను. బాలల విభాగము కేవలం వఖ్ఫె జదీద్‌లో మాత్రమే యుండును తహ్‌రీకె జదీద్‌లో యుండదని నేనీ విషయములో చెప్పదలచితిని.

మొత్తమ్మీద వసూలు పరంగా భారత్‌లోని రాష్ట్రములు ఇట్లు గలవు. కేరళ ప్రథమం, తమిళనాడు ద్వితీయ, జమ్మూకాశ్మీర్ తృతీయ స్థానంలో నిలవగా అనంతరం తెలంగాణ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తరువాత పంజాబ్, ఉత్తర ప్రదేశ్, ఢల్లీ, మహారాష్ట్ర నిలిచినవి. వసూలు పరంగా జమాఅత్‌లు ప్రథమ స్థానం కరులాయి, ద్వితీయ స్థానం కాలికట్, తృతీయ స్థానం హైద్రబాద్, తరువాత పత్తపిరియమ్, ఖాదియాన్, కన్నూర్ టౌన్, కలకత్తా, సూలూర్, బెంగళూరు, రిషి నగర్ నిలిచినవి.

త్యాగము చేయువారందరి ధనము, కుటుంబములో అల్లాహ్ తఆలా అనంత శుభము కలిగించుగాక! గతము కంటే ఎక్కువ త్యాగము అనుగ్రహిమిచ్చు నట్లే సంఖ్యను కూడ పెంచుగాక!

చివరలో హుజూరె అన్వర్ ఇద్దరి దివంగతుల గౌ॥ ముహమ్మద్ అస్లమ్ షాద్ మంగ్ల ప్రైవేట్ సెక్రెటరి గారి, అహ్మద్ షేర్ జూయిఅ గారి సద్గుణములను ప్రస్తావించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

BOOK POST (PRINTED MATTER)

To,

.......................................................................

.......................................................................

.......................................................................